# సత్యవాణి

## అతిపెద్ద గ్రీన్ హోమ్స్ టౌన్‌షిప్

హైదరాబాద్, ఏప్రిల్ 23(బిజినెస్ బ్యూరో): హైదరాబాద్‌కు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ సత్యవాణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అనుబంధ సంస్థ సత్యవాణి గ్రీన్ హోమ్స్... భారత్‌లో అతిపెద్ద గ్రీన్ హోమ్ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌ను నిర్మిస్తోంది. వరంగల్ జాతీయ రహదారికి సమీపంలోని అన్నోజిగూడలో 12 ఎకరాల విస్తీర్ణంలో ఈ టౌన్ షిప్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఉషోదయమ్ గ్రీన్ హోమ్స్‌గా పిలిచే ఈ టౌన్ షిప్‌లో పర్యావరణ అనుకూలమైన 1800 యూ నిట్లను నిర్మించనున్నట్లు సత్యవాణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండి, పి. సూర్య ప్రకాశ్ తెలిపారు. రేపటి తరాల కోసం నిర్మాణ రంగ కంపెనీలు ఏ రకంగా ముందుకు సాగవచ్చో ఉషోదయమ్ గ్రీన్ హోమ్స్ నిరూపిస్తుందని ఆయన పేర్కొన్నారు.